## బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ అండ : ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా


నివాళులర్పిస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ చౌరస్తా, అక్టోబర్ 30 : ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి బీఆర్ఎస్ అన్ని విధాలా అండగా ఉంటుందని ఆ పార్టీ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని 17వ వార్డు సీఆర్ రెడ్డి తోటకు చెందిన చిగురు నవీన్ అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, నవీన్ మృతదేహానికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి సోదరుడు, బీఆర్ఎస్ యువ నాయకుడు అనిల్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రతి కార్యకర్త కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. అనంతరం ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి, కౌన్సిలర్ ముస్త్యాల దయాకర్, సీనియర్ నాయకుడు యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ షురూ..

- వానకాలం సీజన్ లక్ష్యం 2.30 లక్షల మెట్రిక్ టన్నులు
- జిల్లాలో 171 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు
- కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూం
- హెల్ప్‌లైన్ నంబర్ 6303928718

జనగామ, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ) : వానకాలం సీజన్‌లో పండిన ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేసింది. దీంతో అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. కేంద్రం సహకరించకపోయినా రైతుల నుంచి ప్రతి గింజనూ సేకరించాలన్న సీఎం కేసీఆర్ నిర్ణయం మేరకు పూర్తి స్థాయిలో పంట చేతికొచ్చిన ప్రాంతాల్లో తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లాలో ఇప్పటికే పలుచోట్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా దీపావళి పండుగ తర్వాత ధాన్యం సేకరణ ప్రక్రియను ముమ్మరం చేయాలని నిర్ణయించారు. అంతేకాకుండా గతంలో మాదిరిగా గ్రామాల్లోనే సేకరణ జరిపి నేరుగా రైతు ఖాతాల్లోకే వడ్ల పైసలు వేయాలని, డిఫాల్ట్ మిల్లర్లకు ఈసారి ధాన్యం ఇవ్వొద్దంటూ ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. ధాన్యం కొనుగోళ్ల పరిశీలనకు ప్రత్యేకంగా మానిటరింగ్ సెల్ సహా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు.

**జిల్లాలో 171 కొనుగోలు కేంద్రాలు..**

జిల్లాలోని 12 మండలాల పరిధిలో 171 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 2.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు అధికారులు చర్యలు చేపట్టారు. గతేడాది వానకాలంలో 195 కొనుగోలు కేంద్రాలు, యాసంగిలో 133 కేంద్రాల ద్వారా వడ్లు సేకరించారు. గతేడాది ఇదే సీజన్‌లో జిల్లాలో 1,49,087 ఎకరాల్లో వరి సాగు చేయగా, ఈ సీజన్‌లో 1,90,126 ఎకరాల్లో ధాన్యం పండిస్తున్నారు. గతేడాది కంటే ఈసారి అదనంగా 41,039 ఎకరాల్లో వరి అధికంగా సాగైంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సారి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎక్కువ సంఖ్యలో ఉంటేనే మంచిదనే నిర్ణయానికి వచ్చిన అధికారులు గత యాసంగిలో ఎక్కడెక్కడ కేంద్రాలు ఏర్పాటయ్యాయో తిరిగి వాటినే మళ్లీ ఈసీజన్‌లో ప్రారంభించాలని ఆదేశాలు అందాయి. దీంతో ఈసారి కూడా జిల్లాలో మొత్తం 171 కేంద్రాలకు గానూ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) ఆధ్వర్యంలో ఐకేపీ ద్వారా 79, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్) ఆధ్వర్యంలో 92 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు.

**3 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి..**

ప్రస్తుత సీజన్‌లో జిల్లా వ్యాపితంగా 12 మండలాల పరిధిలో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అందులో 50 శాతం అంటే 1.50లక్షల మెట్రిక్ టన్నులు సన్న ధాన్యం, 1.50లక్షల మెట్రిక్ టన్నులు దొడ్డు రకం ధాన్యం వస్తుందని భావిస్తున్నారు. అయితే సన్న రకం ధాన్యం స్థానికంగా కొనుగోలు చేస్తుండగా, ప్రభుత్వరంగ సంస్థలకు 1.50 మెట్రిక్ టన్నుల దొడ్డు వడ్లు అమ్మకానికి వస్తుందని అధికార యంత్రాంగం భావిస్తున్నది. మొత్తంగా జిల్లా వ్యాపితంగా ఏర్పాటు చేస్తున్న 171 కొనుగోలు కేంద్రాల ద్వారా 2. 30లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని నిర్ణయించారు. వడ్ల సేకరణ, రవాణా, డబ్బుల చెల్లింపుల్లో ఇబ్బందులు లేకుండా చూసేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పౌరసరఫరాలశాఖ, మార్కెటింగ్‌శాఖ, సహకార శాఖ, వ్యవసాయశాఖల అధికారులతో కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ సమీక్షలు నిర్వహించి కొనుగోళ్లపై దిశానిర్దేశం చేశారు. ఏర్పాటు సహా రవాణా, గన్నీ సంచుల సేకరించి అందుబాటులో ఉంచడం, సేకరణ కేంద్రాల వద్ద సౌకర్యాలు, డబ్బుల చెల్లింపు వంటి అంశాలపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

**నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : కలెక్టర్**

ధాన్యం సేకరణ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య హెచ్చరించారు. అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించి రైతులకు టోకెన్లు ఇచ్చిన మేరకే కొనుగోళ్లు నిర్వహించాలని, గన్ని సంచులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనువైన ప్రదేశాన్ని కొనుగోలు కేంద్రాలకు ఎంపిక చేసుకొని కేంద్రంలో మౌలిక వసతులు టాయిలెట్లు, తాగు నీరు, విద్యుత్, కావాల్సిన ఐరిష్, ఎలక్ట్రానిక్ యంత్రాలు తదితర సౌకర్యాలు, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే సమయంలో నిబంధనల ప్రకారం తేమ చూసి తీసుకురావాలని రైతులను కోరారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు (రైతుల) ఓపీఎంఎస్ విధానంలో వెంటనే నమోదు చేయాలని, తద్వారా త్వరగా రైతులకు డబ్బులు చెల్లింపులు జరుగుతాయని సంబంధిత అధికారులకు సూచించారు. కొనుగోలు చేసే ధాన్యాన్ని తరలించేందుకు హమాలీలు, లారీలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వానాకాలం ధాన్యం కొనుగోలుపై కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూం, హెల్ప్‌లైన్ నంబర్‌ను 6303928718 అందుబాటులో ఉంటుందన్నారు. ధాన్యం కొనుగోలు, తరలింపు వంటి ఏదైనా సమస్యలున్నా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నర్మెట, అక్టోబర్ 30: మండలంలోని మచ్చుపహాడ్, మల్కపేట గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం మార్కెటింగ్ సెంటర్ల కమ్యూనిటీ కోఆర్డినేటర్ బత్తిని యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీసీ యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాఖ్య సంఘం అధ్యక్షురాలు మమత, సుజాత, సీసీ లు మాలోత్ సురేశ్, మాదవి, సుభద్ర, బానోత్ లత, రైతులు పాల్గొన్నారు.

**కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర..**

బచ్చన్నపేట : రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రా మాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నదని ఐకేపీ ఏపీఎం కొత్తపల్లి నాగేశ్వర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని నారాయణపూర్, బసిరెడ్డిపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీసీలు తిరుమల, సత్యనారాయణ, నిర్వాహకులు మంజుల, సాయిలక్ష్మి, ప్రేమలత, వనమ్మ, వంగపల్లి కల్పన, ఎద్దు లక్ష్మి, చెప్యాల సంతోష, తీగల భాగ్య, నల్ల సిద్ధినర్సవ్వ, చెప్యాల మాధవి, సీఏ దయ్యాల మాధవి పాల్గొన్నారు.


నర్మెట: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీసీ యాదగిరి

# టీడీపీ దుకాణం బంద్

- బీఆర్ఎస్‌దే మూడోసారి అధికారం
- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి


టీడీపీ మాజీ జడ్పీటీసీ కిష్టయ్యను పార్టీలోకి ఆహ్వానిస్తున్న కడియం

లింగాలఘనపురం, అక్టోబర్ 30: లింగాలఘనపురం మండలంలో టీడీపీ దుకాణం బంద్దైందని, కాంగ్రెస్ పార్టీ అంతమైందని, రాష్ట్రంలో మూడో సారి సీఎం కేసీఆర్ అధికారంలోకి రావడం ఖాయమని స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అధ్వర్యంలో గుమ్మడవెల్లికి చెందిన టీడీపీ మాజీ జడ్పీటీసీ గోసంగి కిష్టయ్య ఆ పార్టీని వీడి హనుమకొండలోని కడియం నివాసంలో బీఆర్ఎస్‌లో సోమవారం చేరగా, పార్టీకండువాను కప్పి కడియం బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ లింగాలఘనపురం మండలంలో టీడీపీ దుకాణం బంద్దైందన్నారు. కాంగ్రెస్‌కు చెందిన సిరిపురం ఎంపీటీసీ బర్ల మాదవికుమార్ బీఆర్ఎస్‌లో చేరడం ద్వారా ఆపార్టీ కాస్త ఖతమైందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్శితులై విపక్షాల నేతలే బీఆర్ఎస్‌లో చేరిపోతున్నారన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో తనను అధిక మెజార్టీతో గెలుపొందించేందుకు కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, నాయకులు కత్తుల శ్రీపాల్‌రెడ్డి, దండిగ అయిలయ్య, కొండేటి యాదగిరి, మధు, మెట్టు భాస్కర్, సంబోజు లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, పర్వతాలు,వెంకటేశ్, బాలరాజు, రాజు, బాష,శ్రీనివాస్, సంగి వెంకటేశ సంగి కుమార్, బొల్లంపెల్లి నాగేందర్, బోయిని రాజు, గుర్రం బాలరాజు, శ్రీనివాస్ ఉన్నారు.

# పోలింగ్ అధికారులదే కీలక పాత్ర..

**పీవో, ఏపీవో, ఓపీవోల శిక్షణ తరగతిలో జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య**


మాట్లాడుతున్న శివలింగయ్య

జనగామ చౌరస్తా, అక్టోబర్ 30 : శాసన సభ ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారులదే కీలక పాత్ర అని జనగామ జిల్లా ఎన్నికల అధికారి సీహెచ్ శివలింగయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాలలో ప్రిసైడింగ్ ఆఫీసర్లు (పీవో), అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఏపీవో), అదర్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు (ఓపీవో) ఎన్నికల నిర్వహణపై శిక్షణ తరగతు లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శివలింగయ్య హాజ రై మాట్లాడుతూ జిల్లాలోని జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి పోలింగ్ అధికా రులు అప్రమత్తంగా తమ విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రెండు రోజుల పాటు పీవోలు, ఏపీవోలు, ఓపీవోలకు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. పోలింగ్‌కు ఒకరోజు ముందు, పోలింగ్ సామగ్రి తీసుకున్న తర్వాత పోలింగ్ కేంద్రంలో కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తిగా సిద్ధం చేసుకోవాలని సూచించారు. జనగామ రిటర్నింగ్ అధికారి మురళీ కృష్ణ, ఎన్నికల నోడల్ అధికారులు అనిల్ కుమార్, రాము, వినోద్ కుమార్, చౌడేశ్వరి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ నర్సయ్య, తహసీల్దార్లు మహిపాల్‌రెడ్డి, నాగదివ్య, శ్రీనివాస్‌రెడ్డి, పీవోలు, ఏపీవోలు, ఓపీవోలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★శ్రీ విజయలక్ష్మి వెజ్ – నాన్ వెజ్ పచ్చళ్ళు గ్రామాలలో సేల్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 30 వేలు+ ఉంటుంది. బైక్ తప్పనిసరి మండలానికి ఒకరు మాత్రమే ఆసక్తి గలవారు సంప్ర : 9030585133
KMM-10471

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**మీ ఆదాయం, మీ చేతుల్లో**

★అందరు ఉన్న స్థితి నుండి ఉన్నతి స్థితికి చేరాలనుకునే వారికి శుభవార్త, పార్ట్/ ఫుల్ టైం పనిచేస్తూ నెలకు 50 వేల నుండి 1లక్ష వరకు సంపాదించుకునే అవకాశం. సంప్ర: 9848931457.
NTW-13453

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**



★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**CHANGE OF NAME**

I, the under signed **NARAGANI VENKATAIAH** (New Name) previously called **NARAGONI VENKATAIAH** (Old Name) and Residing at H.No. 2-21, Palampeta, Venkatapur, Mulugu Dist. T.S. India, and solembly declare.

**PASSPORT MISSING**

I, **Thummala Sunil Kumar** S/o Thummala Sachidooda Reddy, Age: 56 yrs, Lost my **Passport No. B24194B1** While Copying the Xerox Center at Subedari, Hanamkonda On 10-09-2023. And not tracedout till today. If anyone see my Passport please inform R/o H.No. 1-8-243/A, Flat No. 501, Kishore Bhavan, Balasamudram, Hanumakonda Dist.

**PLOT FOR SALE**

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 121 చ.గజాల ప్లాట్ రూ. 2 లక్షలు. సెక్యూరిటీ, ఫెన్సింగ్, గేటు, స్పాట్ రిజిస్ట్రేషన్. 8179608180.
NT-318000

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565